"ఊ ...నేను రెడీ ..వదండి పోదాం.. " అంటూ రాజేశ్వరి ఎదురుగా వచ్చి నిలబడింది.

అతిలి ఉన్న వాచురంగు షిఫాన్ చీరలో రాజేశ్వరి వసుషపచ్చనిశరీరంమెరిసిపోతూంది. ఆమె అందాన్ని కళ్ళతో త్రాగేస్తూ కొద్ది క్షణాలు అలానే ఉండిపోయాడు గంగాధర్.

"ఇంకసేపూ అయిందా.... అయ్యింది అంటూ నన్ను కంగారుపెట్టి ఇప్పుడు అలా నిలుచుండి పోయారేం ?..." అంది చిరు నవ్వు నభ్యతూ, తనకు తెలుసు గంగాధర్ ఎందుకలా ఉండిపోయాడో. పెళ్ళి నంచ త్సరం కావొస్తుంది ఆ మాత్రం భర్త చూపు లను గ్రహించలేదూ ?....

"పోనీ మనం సినిమా ప్రోగ్రాం కాన్సిల్ చేసుకుంచేనో ?" గంగాధర్ అడుగు లి ముందుకు వెస్తూ అన్నాడు.

"ఊ ఊ ..దగ్గరికి రాకండి. ఇప్పుడు నా మేకప్ పాడు చేస్తేన్నారు మీ వాలకం చూస్తుంటే " న్నది చిరుకోపం నటిస్తూ

గంగాధర్ ఒక నిట్టూర్పు విడిచి తాం కప్పు తీసుకుని వరండాలోకి వచ్చాడు.

ఇంటికి తాళం పెట్టి ఇద్దరూ రోడ్డున పడ్డారు

బస్సు స్టాపుకి వెళ్ళేదారిలో కాలేజీ అబ్బా యిల హాస్టలు ఒకటి ఉంది. ఇద్దరూ హాస్టలు వ్రక్కగా వచ్చారు

హాస్టలు టికిలోంచి ఎవరో ఈల వేశారు. రాజేశ్వరి పళ్లు బిగబట్టింది.

"హాయ్ డార్లింగ్.... ఇంకెవ రో పాడాడు

రాజేశ్వరి పిడికిళ్లు బిగుసుకున్నాయి

"రావే నా చెలియా . చెలియా — జీవన"

ఇంకో కిటికీలోంచి ఎవరో రెండు స్వరాల గొంతుతో అపస్వరాలతో పాడుతున్నాడు.

"వ్రూట్స్....పిళ్ళని చెప్పు తీసుకొని కొట్టాలి....

రాజేశ్వరి కళ్లు ఎర్రబారాయి.... ముఖం కోపంతో ఎర్రబడిపోయింది. తల త్రిప్పి సిసు రుగా హాస్టలువైపు చూసింది,

"నువ్వాటు చూడకు ...వాళ్ళింకా ఎక్కువ చేస్తారు ." అంటూ వినుక్కున్నాడు గంగా ధర్,

"వాళ్ళ లా పెకిలి చేష్టలు చేస్తుంటే మీరు చూస్తూ ఊరుకుంటారేం ?"

అతనికంటే ఎక్కువ విరుక్కుంది రాజే శ్వ

"మరేంచెయ్యమంటావ్ ....వాడిని ఆడిగా ననుకో...నెనేదో తోచక పాడుకుంటున్నాను ...మీ అవిడనే చూసి పాడుతున్నానని ఎందు కనుకుంటావ్ అంటాడు. దానికేం సమా ధానం చెప్పగలం?....అయినా అలాంటి జాలయి వెధవలకి దూరంగా వుండాల.... ఖరదు మీద గాయేస్తే మనమీదే విందుతుంది..." అన్నాడు

అప్పటికి వాళ్ళిద్దరూ హాస్టలు దాటి వచ్చే శారు.

"ఇలాంటి వాళ్ళని ముస్లిం దేశాలలోలాగా కొరడాలతో కొట్టడమో, కాళ్ళు చేతులూ నరి కేయడమో చేయాలి....వెధనలు ప్పొమన. వాడి పెళ్ళాన్నో, చెల్లెలినో ఎవడో ఇల అల్లరి పెడే వాడికెలా ఉంటుంది ?....

రాజేశ్వరి గొణుగుతూనే ఉంది.

బస్సు స్టాపు వచ్చేసింది.

ఇలాంటిరోజు కావడం వల్ల సిటీ బసులన్ని కాస్త తక్కువగా ఉంటాయి. ఆదివారం సైకావడం వల్ల జనం ఎక్కువగా ఉండరు. బస్సు ఎప్పుడు వస్తుందో....వచ్చినా ఎక్కడం కష్టమే.

"ఆటోలో పోదామండీ " అంది రాజేశ్వరి వెళ్తి వాచి వంక చూస్తూ. "టిక్కెట్లు దొ కవు లేకపోతే...."

ఖాళీగా వస్తున్న ఆటో ఆపాడు గంగాధర్. రాజేశ్వరి ఆటో ఎక్కింది.

"శాంతి థియేటర్...." తనూ ఎక్కి కూర్చుంటూ అన్నాడు గంగాధర్.

ఆటో కాస్త దూరం వెళ్ళిన తరువాత గమనించింది రాజేశ్వరి ఆటోవాడు మధ్య మధ్య రియర్ వ్యూ మిర్రర్ లోంచి తనవేపే చూస్తున్నాడు. రక్తం ఉమె మెదడులోకి చివ్వున ఎక్కినట్టు అనిపించింది. ఆటో ఆపి వాడి జుట్టుపట్టుకుని ఓ కుదుపు కుదపాలని అనిపించింది.

ఇలాంటి ఈ వెధవక్కూడా లోకువే ... ఇలాంటి వాళ్ళని ఏం చేసినా పాపంలేదు అమకుం .

శాంతి థియేటర్ వచ్చేసింది.

టిక్కెట్లు తీసుకుని లోపలికి వెళ్ళారు. అప్పటికే న్యూస్‌రీల్ వేస్తున్నాడు హాలంతా చీకటిగా ఉంది. సీటు నెంబర్లు వెతుక్కుంటూ ఆ చీకట్లో తడుముకుంటూ నడుస్తున్నారు ఇద్దరూ— గంగాధర్ ముందూ, రాజేశ్వరి వెనుకా.

కూర్చున్న మగాళ్ళ మోకాళ్లు నడుస్తున్న రాజేశ్వరి కాళ్ళకి రాచుకుంటున్నాయ్

వెధవలు....ఆడది వస్తుందనగానే మరికాస్త ముందుకు జరిగి కూర్చుంటారు ... కావాలనే వెధవలు-గాచుకుందామని.... ఏం ఆనందం లభిస్తుందో వీళ్ళకి ....

రాజేశ్వరి ముఖం చిట్లించుకుంటూ నడుస్తూంది.

ఇంతలో హఠాత్తుగా ఎవడో ఆ చీకటో చటుక్కున రాజేశ్వరి చేయిపట్టుకుని మెత్తగా నొక్కి వదిలేశాడు

రాజేశ్వరికి గట్టిగా అరవాలనిపించింది. ఆగి వెనక్కి తిరిగి చీకట్లోకి చూసింది.

తన చేయి పట్టుకుంది ఆ సీట్లోవాడా లేక అటుప్రక్క సీట్లోవాడా ?.... ముఖాలు కూడా సరిగా కనబడడంలేదు. వెళ్ళి జుట్టుపట్టీలాగి చెంపమీద ఒక్కటిస్తేనో ...

కాని తను అలా చేయలేదు.... అలా చేస్తే చుట్టూ జనం మూగుతారు. ఏమైందని అడుగుతారు. తను చెప్తుంది. వాడు నేను కాదని అంటాడు.... గొడవ ... నవ్వులు.... హేళనలు....

ఎవరు మాత్రం ఇవన్నీ భరించగలరు?...

ఏమీ చేయలేని తన నిస్సహాయస్థితికి బాధపడుతూ ముందుకు కదిలింది.

ఇద్దరూ సీట్లలో కూర్చున్నారు.

న్యూస్‌రీల్ అయిపోయింది. సినిమా మొదలయింది. కాస్సేపు సినిమా చూడడంలో తను పడ్డ చికాకులన్నీ మరిచిపోయింది రాజేశ్వరి

ఉలిక్కపడి నడుము నిటారుగా పెట్టి శరీరాన్ని ఒక్కసారి కుదిపింది రాజేశ్వరి.

వెనక సీట్లో కూర్చున్న వెధవెవడో కాలితో తన పిరుదులను నొక్కుతున్నాడు. విసురుగా వెనక్కి తిరిగి చూసింది రాజేశ్వరి. వాడు కాలు తీసేశాడు.

పదినిముషాలు గడిచాయి.

మళ్ళీ వెనక నుండి కాలితో నొక్కడం ప్రారంభం అయింది. రాజేశ్వరికి ఉక్రోషంతో కళ్ళలో నీళ్ళు తిరిగాయ్. ప్రక్కకి వంగి గంగాధర్ చెవిలో చెప్పింది. గంగాధర్ వెనక్కి తిరిగాడు.

"మిస్టర్.... మీరు సరిగా కూర్చోండి...."

"సారీ.... చూడలేదండీ...."

"వెధవ... కావాలనే ఆలా చేస్తూనే ఏం తెలీనట్టు నంగనాచిలా సారీ అంటున్నాడు.... మీరు బయటికివెళ్ళి మేనేజరుతోచెప్పి పోలీసుల్ని పిలిపించి వాడిని బయటికి ఈడ్పించండి...." అంది గొంతులోని కసిని నొక్కిపడుతూ గంగాధర్ చెవిలో రాజేశ్వరి.

"పోనీద్దూ ... విజంగానే చూడలేదేమో.. అయినా లేనిపోని గొడవ ... ఆ చికాకు భరించడం కష్టం.... ఇక కాలుపెట్టడులే...."

గంగాధర్ మీద చెప్పలేనంత కోపం వచ్చింది రాజేశ్వరికి.

ముందే

ఓ ఆఫీసులో నోటీసు ఈ విధంగా వచ్చింది.

'తమ బంధువుల అంత్యక్రియలకు హాజరు కాదలచుకున్న గుమాస్తాలందరూ వెలవుకోసం క్రికెట్ మాచ్ ప్రారంభానికి కనీసం అయిదురోజుల ముందే అప్లై చేయాలి'.

—కె. గోపాలకృష్ణగుప్త (ఆత్మకూరు)

కొందరు మగాళ్లుకూడా ముందునుండే ఎక్కిపోయారు. వాళ్లు రాజేశ్వరి ప్రక్కనే నిలబడ్డారు. బస్సు ఏమాత్రం కుదుపుతో వడిచినా అటునుంచొకడూ ఇటునుంచొకడూ రాజేశ్వరిమీద పడుతున్నారు. ముందు కెళ్ళాలంటే చోటులేదు భర్తకి ఇష్టంలేకపోయినా బయలుదేరదీసింది

పౌరుషం, గుండె ధైర్యం ఉన్న భర్త లభించిన ఆడది నిజంగా అదృష్టవంతురాలు అనుకుంది

గంగాధర్ అన్నట్టుగా వెనకాల ఉన్నవాడు మళ్ళీ కాలుపెట్టలేదు.

కానీ రాజేశ్వరి చికాకు మరీ ఎక్కువ చేసేదిగా ఉంది ఆ సినిమా అందులో హీరో ఇంట్లో అందమైన భార్యని ఉంచుకుని పరాయి ఆడవాళ్ళవెంట పడ్తూంటాడు.

ఛీ.... సినిమాలో కూడా ఆఖరికి ఈ వెకిలి వేషాలే ... దరిద్రపు జాతి. విజంగా అయితే ఆలా వెకిలి వేషాలు వేసే మగాళ్ళని ఏ ఆడదీ మెచ్చుకోదు. కానీ సినిమాలో మాత్రం హీరో చేష్టలకి ఆడాళ్ళు పొంగిపోతున్నారు.... లాగి లెంపకాయ కొట్టకుండా... ఛీ.... దరిద్రం సినిమా....

రాజేశ్వరికి ముళ్ళమీద కూర్చున్నట్లు ఉంది.

ఇంటర్‌వెల్ అయింది. గంగాధర్ లేచి బయటికి వెళ్ళాడు. రాజేశ్వరి వెనక్కి తిరిగి ఆ వెధవ ముఖం చూద్దామని అనుకుంది, కానీ బలవంతాన తన కోరికని ఆపుకుంది. ఆలా వెనక్కి తిరిగి చూస్తే తను వాడినేదో చేస్తున్నట్లు పీలయ్యే ప్రమాదం కూడా ఉంది.. మళ్ళీ కాలితో నొక్కడం మొదలుపెడ్తాడు...

గంగాధర్ వెనక్కివచ్చి సీట్లో కూర్చుని చిప్స్ పాకెట్ రాజేశ్వరి చేతికి అందించాడు.

లైట్లు ఆరిపోయాయ్.

సినిమా మొదలయింది.... సినిమా మొత్తం రాజేశ్వరి చికాకుపడుతూనే చూసింది.

సినిమా అయిపోయింది. రాజేశ్వరికి తల నొప్పి వచ్చేసింది.

నేరం ?

"ఇంత చిన్న వయసులోనే జైలు కొచ్చావు నువ్వేం నేరం చేశావురా బాబూ" అడిగాడు జైలు అధికారి, కొత్తగా వచ్చిన కుర్ర ఖైదీని

"మావాళ్ళంతా ఇక్కడే వున్నారండి ..." అన్నాడా ఖైదీ.

-బి. రామమూర్తి (ఏలూరు)

"ఏమిటలా కణతలు నొక్కుకుంటున్నావ్ పోనీ ఆటోలో పోదామా?...." అని అడిగాడు గంగాధర్.

ఇందాకటి ఆటోవాడు గుర్తుకు వచ్చాడు

"ఉహు ... బస్సులోనే వెళ్దాం...."

ఒకటి రెండు బస్సులు ఆగకుండానే వెళ్ళిపోయాయ్ తరువాత వచ్చిన బస్సు చాలా రష్షుగా ఉంది. రాజేశ్వరి ముందు నుండి, గంగాధర్ వెనుకనుండి ఎక్కారు. కొందరు మగాళ్లు కూడా ముందునుండే ఎక్కివోయారు వాళ్ళు రాజేశ్వరి ప్రక్కనే నిలబడ్డారు. బస్సు ఏ మాత్రం కుదుపుతో నడిచినా అట్నుంచొకడూ. ఇట్నుంచొకడూ రాజేశ్వరి మీద పడుతున్నారు. ఇంకొస్త ముందుకు వెళ్ళాలంటే చోటులేదు భర్తకి యిష్టంలేకపోయినా నానా గొడవ చేసి ఆ సినిమాకి బయలుదేరదీసింది రాజేశ్వరి సినిమాకి వెళ్ళామన్న సంతోషం లేకుండాపోయింది.

"దరిద్రంమూక.... ఇంకెప్పుడూ సినిమాలకి వెళ్ళకూడదు. ఒకవేళ వెళ్ళినా ఏదైనా పాత సినిమాకి, రష్షు తక్కువగా ఉండే సినిమాకి వెళ్ళాలి..." అనుకుంది రాజేశ్వరి.

ఎలాగయితేనేం యిల్లు చేరారు ఇద్దరూ. బట్టలు మార్చుకుని ముఖం కడుక్కొని మంచం మీద వాలిపోయింది రాజేశ్వరి.

"అదేమిటి అలా పడుకున్నావ్"? భోజనం చేద్దాంలే" అన్నాడు గంగాధర్ ముఖం తుడుచుకున్న టవల్ భుజాన వేసుకుంటూ.

"ఉహు .. నాకు తినాలని లేదు.... మీరే తినండి. అన్నీ డైనింగ్ టేబులు మీదే ఉన్నాయ్".

"నువ్వు తినకపోతే నేనూ తినను".

"అబ్బ .. నాకు తల నొప్పిగా ఉంది పీజ్"

"పోనీ కాంచెమేతిను నామాట వినవూ?"

గంగాధర్ కాస్సేపు బ్రతిమలాడిన తరువాత భోజనానికి లేచింది రాజేశ్వరి.

రాత్రి పదకొండు దాటింది.

"ఎమిటాలోచిస్తున్నావ్?" అన్నాడు గంగాధర్ రాజేశ్వరి వైపు తిరుగుతూ

రాజేశ్వరి కళ్ళదగ్గరున్న దుప్పటిని గుండెల దాకా లాక్కుంది. ఆమె కనుకొమ్మలు ముడిపడి ఉన్నాయి.

"ఇందాక అంతమంది వెధవలు అన్ని వెకిలి వేషాలు వేసినా ఎందుకు మనిద్దరిలో ఎవ్వరూ ఏమీ చేయలేకపోయాం? పిరికితనమా? లేక నలుగురిదృష్టిలో పడడం ఇష్టం లేకనా?" ఆలోచిస్తూ అంది రాజేశ్వరి.

"పిరికితనం అని ఎందుకు అనుకుంటున్నావ్? నేనేం పిరికివాడిని కాను".

గంగాధర్ భుజాలు తడుముకున్నాడు.

"ఈవేళ నేనొక నిరయానికి వచ్చాను".

గంగాధర్ ఆమె ఏం చెప్తుందోనని కుతూహలంగా రాజేశ్వరి ముఖంలోకి చూశాడు

"ఇకనుండి అలాంటి వెధవల్ని నేను వదిలిపెట్టబోవడంలేదు. పిచ్చి వేషాలు వేసినవాడిని చెప్పు తీసుకుని కొడ్తాను. నలుగురి దృష్టిలో పడితేనేం? నేను చేసేది తప్పుపనేం కాదుగా నా విషయంలోనే కాదు.... నేను చూస్తుండగా మరే అమ్మాయికి అలాంటి సంఘటన జరిగినా వాడిని వదుల్తుకుని గూబమీద ఒక్కటిచ్చుకుంటాను".

"అప్పుడు ఆ అమ్మాయికి కూడా ధైర్యం వచ్చి వాడిని రెండు అందుకుంటుంది, ఆడవాళ్ళు పిరికిగా ఉన్నంత కాలం జులాయి వెధవల ఆటలు అలా సాగుతూనే ఉంటాయి".

తిరుగుతున్న సీలింగ్ ఫాన్‌ని చూస్తూ అంది.

"నిజంగా నీకంత ధైర్యం ఉందా?"

"ఈసారి చూస్తారుగా.... అవతల వాడు ఎవడైనా, ఎలాంటి వాడైనా నా చేత చెప్పు దెబ్బ తినాల్సిందే".

కాస్సేపు ఇద్దరూ మౌనంగా ఉన్నారు

గంగాధర్ రాజేశ్వరి నడుము చుట్టూ చేయి వేశాడు రాజేశ్వరి అతని చేతిని తోసేసింది.

"పీజ్...నాకు చాల చికాకుగా....తల నొప్పిగా ఉంది".

అటు తిరిగి పడుకుంది రాజేశ్వరి.

* * *

కాంపౌండ్‌వాల్ మీదుగా ప్రక్కింటి వైపు చూస్తున్నాడు గంగాధర్. ఆ ప్రక్కింటికీ వీళ్ళ ఇంటికీ మధ్య కామన్‌గా ఉంది ఆ కాంపౌండ్‌వాల్

ప్రక్కింటి అమ్మాయి సరోజ గులాబీ మొక్కలు నాటుతూంది గంగాధర్ ఆ అమ్మాయినే చూస్తున్నాడు. మట్టి తవ్వుతున్న సరోజ ఒకిసారి తల పైకెత్తి పైట చెంగుతో మెడ మీది చెమటను తుడుచుకుంటూ గంగాధర్‌ని చూసింది.

గంగాధర్ కళ్ళు తీయగా మూలిగాయి.

సరోజ మళ్ళీ తన పనిలో నిమగ్నమై పోయింది గునపంతో మట్టి త్రవ్వుతుంటే ఆమె పైట జారింది. సరోజ సర్దుకోలేదు. ఆమె పూర్తిగా తన పనిలో లీనమైపోయింది.

గంగాధర్ ఒళ్ళు వేడెక్కింది.

'నేను ఇక్కడున్నానని సరోజకి తెలుసు.

కన్ఫ్లేషన్ బహుమతి

30 ఏళ్ళ క్రితం రాజమండ్రిలో పుట్టాను. ఏమీ తోచక కథలు రాస్తుంటాను. కార్టూన్లు గీస్తుంటాను. హ్యూమర్ నా మొదటి ప్రాణమైతే సంగీతం నా రెండో ప్రాణం. హిందుస్థానీ సంగీతంలో (సితార్) డిగ్రీ పొందాను. సంగీతంలోగాని, కార్టూనింగ్‌లోగాని, సాహిత్యంలోగాని ఇంకా చాలా చేయాల్సి వుంది.

కథల పోటీలో నాకు బహుమతి ఇచ్చిన ఆంధ్రభూమి వారికి నా కృతజ్ఞతలు.

-మల్లిక్ *

తనసే చూస్తున్నానని తెలుసు..అయిన అలా పైట ఎందుకు జార్చిందీ?"

గంగాధర్‌కి ఉత్సాహం వచ్చింది. తప్పకుండా సరోజ తనని కోరుకుంటూంది.

'ఆడపిల్లలు పెళ్ళికాని వాళ్ళకంటే పెళ్ళయిన మగాళ్ళనే ఎక్కువ లైక్ చేస్తారోయ్' అని ఆఫీసులో తన కొలీగ్ సుందరం అన్న మాటలు అతనికి గుర్తుకొచ్చాయ్.

అవును...సరోజ తనని లైక్ చేస్తూంది... వాళ్ళింట్లోంచి ఎప్పుడూ చాటుగా చూపులు చూస్తూంటుంది. ఎన్నాళ్ళిలా ముసుగులో గుద్దులాట? ఏదో ఒక అడ్వెంచర్ చేయాలి. మధ్యాహ్నం రాజేశ్వరి పుట్టింటికి వెళ్తుంది. వలవేసి సరోజని దారికి తెచ్చుకుంటే అప్పుడు వశం వస్తుంది అనుకున్నాడు గంగాధర్.

వెనుక గుమ్మంలోంచి ఇంట్లోకి చూశాడు. బాత్రూమ్‌లోంచి నీళ్ళ శబ్దం వినిపిస్తూంది. రాజేశ్వరి స్నానం చేస్తూంది.

కాంపౌండ్ వాల్ దగ్గరికి వచ్చి అటూ ఇటూ చూసి తను ముందుగానే వ్రాసి ఉంచుకున్న లవ్‌లెటర్ పైజామా జేబులోంచి తీసి ఉండచుట్టి సరోజ మిదికి విసిరాడు గంగాధర్.

* * *

"ట్రింగ్ .. ట్రింగ్..."

ఎవరో డోర్‌బెల్ నొక్కుతున్నారు.

చదువుతున్న న్యూస్ పేపరు టీపాయ్ మీద పడేసి లేచివెళ్ళి తలుపు తీశాడు గంగాధర్.

ఎదురుగా విశ్వనాధం.. సరోజ తండ్రి.

కొవ్వొక్కొక్కడు అతవిగుండె ఆగిపోయింది. ఇప్పుడీయన ఎందుకొచ్చినట్టు?...

విశ్వనాధం ముఖం జేవురించి ఉంది. గుమ్మానికి అడ్డుగా నిలబడి ఉన్న గంగాధర్‌ని విసురుగా తోసుకుని లోవలికి వచ్చాడాయన.

"నీతో మాట్లాడాలి...."

తీవ్రంగా ఉంది అతని గొంతు.

ఇది తను సరోజ వ్రాసిన ఉత్తరం ఫలితమే నని గంగాధర్‌కి అర్థం అయిపోయింది.

"కూర్చోండి ..."

తను సోఫాలో కూర్చుంటూ విశ్వనాధంతో అన్నాడు గంగాధర్. ఆ మాటలు సైఫాయిడ్‌తో పడి లేచినవాడి మాటల్లా చాలా నీరసంగా వచ్చాయి అతని గొంతు నుండి.

విశ్వనాధం గంగాధర్‌కి ఎదురుగా కూర్చుంటూ తన లాల్చీ జేబులోంచి నలిగిన కాగితం తీసి గంగాధర్‌కి అందించాడు.

"ఏమిటిది?"....గొంతు చించుకుంటూ ప్రశ్నించాడు.

అతని అరుపుకి లోపల ఉన్న రాజేశ్వరి బయటికి వచ్చింది.

ఆ కాగితం పట్టుకున్న గంగాధర్ చెయ్యి వణుకుతుంది, అది అతను సరోజకి వ్రాసిన లవ్‌లెటర్.

"ఏమిటండీ అదీ?...." నల్లగా మాడిపోయిన భర్త ముఖంలోకి చూస్తూ అడిగింది రాజేశ్వరి.

"నో.... ఇది నేను వ్రాసిందికాదు .. నాకు తెలీదు...."

గట్టిగా అరవాలని అనుకున్నాడుగానీ గొణుగుతున్నట్లుగా వచ్చాయ్ ఆ మాటలు అతని నోటివెంట.

"ఏమిటయ్యా తెలీదూ— మా అమ్మాయి మొక్కలు నాటుతుంటే ఈ కాగితం ఉండచుట్టి దానిమీదికి నువ్వు విసరలేదూ?...."

విశ్వనాధం కళ్ళలో ఎర్రనిజీర కదలాడింది. "నువ్వే కాస్త చూడమ్మా ఆ కాగితంలో మీ ఆయన ఏం వ్రాశాడో..."

రాజేశ్వరి భర్త చేతిలోని కాగితాన్ని తీసుకుని చదివింది. అది గంగాధర్ చేతివ్రాతే...

ఆమె ముఖం పాలిపోయింది.

"అదే అనుకున్నావా?... మా అమ్మాయి మీ ఆయన గురించి ఇంకా చాలా చెప్పింది.... ఎప్పుడూ ఆ కాంపౌండ్‌వాల్ దగ్గరే నిలబడరాడు. ఆడది కనిపిస్తే చాలు గుడ్లనీళ్ళు చూస్తాడు.... ఏం.... మా ఆడవాళ్ళెవరూ కాస్త గాలిపీల్చుకోవడానికి ఇవతలకి రానక్కరలేదూ?.... అయినా పెళ్ళయి ఉండీ ఇదేం బుద్ధీ?....

"ఈ ఉత్తరం అతను మా అమ్మాయికి నిన్న వ్రాశాడు. మా అమ్మాయి నాకు చూపించింది. పరేలే ... మొదటి తప్పు క్రింద వదిలేద్దాం మళ్ళీ ఎప్పుడైనా ఇలా జరుగుతే చూద్దాం.... ఎందుకులే లేనిపోని గొడవ అని ఊరుకున్నాను. మళ్ళీ ఈవేళ.... ఇందాక మా

చూసి....

సినిమా హాలు రద్దీగా వుంది.

సీటు వెతుక్కోడంలో గవి ఓమున లావిడ మీద పడ్డాడు.

"బుద్ధుందా లేదా; కాస్త మనిషిని చూసి పడు ..." కోపంగా అంది ముసలావిడ.

"చూసి పడేటట్లయితే మీమీదెందుకు పడతాను?" విసుగ్గా అన్నాడు రవి.

—కె. వి. సత్యనారాయణమూర్తి
(కందుకూరు)

బాధ

—మల్లిక్



ట్వింక్ ఇడ్లీ స్టాండ్
(శ్రమ లేకుండా
మీరు రుచికరమైన ఇడ్లీలు
తయారుచేసుకోవడం కోసం)

ట్వింక్ ఇడ్లీ స్టాండ్ నమూనా అవిరి బాగా తగిలేందుకు వీలు కల్పిస్తుంది. అందేత ఇడ్లీలు మరింత లొందరగా, మరింత మెత్తగా, పువ్వుల్లా తయారై బయటి కొస్తాయి. ట్వింక్ ఇడ్లీ స్టాండ్, మామూలు ఇడ్లీ పాత్రల కంటె 25% బదులై ఒకటో రకం లోహంతో తయారైనది. అందేత ఏళ్ళి తరబడి మన్నుతుంది.

ఎంతో సులభంగా శుభ్రపరచ కోవడం కోసం, కన్నాలు లేకుండా ప్రత్యేకమైన నమూనాతో రూపొందించ బడింది ట్వింక్ ఇడ్లీ స్టాండ్ రెండు సైజుల్లో దొరుకుతుంది 12 ఇడ్లీల కోసం 4-ప్లేట్ల ఇడ్లీ స్టాండ్ (5-లీటర్ల హాకిన్స్‌లో పెట్టుకోవచ్చు), 18 ఇడ్లీల కోసం 6-ప్లేట్ల ఇడ్లీ స్టాండ్ (6.5 లీటర్ల లేదా అంతకంటే పెద్ది హాకిన్స్‌లో పెట్టుకోవచ్చు). ఇవాళే మీ హాకిన్స్ విక్రేతను ట్వింక్ ఇడ్లీ స్టాండ్ అమ్మని అడగండి లేదా ఈ చిరునామాకు (వాయండి.

ప్రెషర్ కుక్కర్స్ అండ్ అప్లయన్సెస్ లిమిటెడ్, పి. ఒ. బాక్స్ 6481, బొంబాయి 400 018



ట్వింక్
ఇడ్లీ స్టాండ్
హాకిన్స్ ప్రెషర్ కుక్కర్ల నిర్మాతలు తయారుచేసినది

హాకిన్స్ మరియు హాకిన్స్-తూనిపర్యాయ లేని రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కులు

©1981 కాదిస్తాది ప్రొడక్ట్స్ రిజిస్టర్డ్ వారకం ద్వారా ప్రెషర్ కుక్కర్స్ & అప్లయన్సెస్ లిమిటెడ్

PCA Product

everest/82/PCA/14-B

స్పృహ

"ఇరవైరెండో నెంబర్ బెడ్ పేషెంటుకి స్పృహ వచ్చిందా, ఏం చేస్తోంది?" అడిగాడు డా॥ విల్సన్, నర్సుని.

"పాపం....ఆ దెబ్బ తగిలిన చేత్తోనే ముఖానికి పౌడర్ రాసుకుంటోంది" చెప్పింది నర్సు

—కె. గోపాలకృష్ణగుప్త (ఆత్మకూరు)

సరోజ వసారాలో నిలబడితే దాన్ని చూసి కిస్సుకొట్టాడట .."

గంగాధర్ తలవంచుకున్నాడు రాజేశ్వరి ముఖం ఎర్రబడింది.

"అయినా ఇవేం జ్ఞానాయి బుద్ధులు తల్లీ ....ఇలాంటి వాళ్ళని జుట్టుపట్టి లాగి చెప్పుతో దవడ మీది ఒక్కటివ్వాలి ... ముక్కు ముక్కులు క్రింద కరిచెయ్యాలి... వడివీధిలో బట్టలూడదీసి ..."

"ఆగండి..." గట్టిగా అరిచింది రాజేశ్వరి.

ఆమె అరిచిన అరుపుకి గంగాధర్, విశ్వనాధం ఇద్దరూ తుళ్ళిపడ్డారు

రాజేశ్వరి తన కాలికున్న స్లిప్పర్ని తీసి పట్టుకుంది. ఆమె కళ్ళలో ఎర్రని జీర!

గంగాధర్‌కి ఆరోజు రాజేశ్వరి అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. అనిపి మతి పోయింది ...దీనికి పిచ్చెగాని పట్టలేదుకదా! ....కొంపతీసి ఇప్పుడు తనకి....

అరి ముఖం పాలిపోయింది.

రాజేశ్వరి విశ్వనాధం వైపు తిరిగి చెప్పుని పైకెత్తి పట్టుకుని నిలబడింది.

"మరో మాట ఆయన గురించి అంటే మర్యాద దక్కదు...చేతిలో ఏముందో చూస్తున్నారుగా.... ఆయన అలాంటివారు కాదు ... మీ అమ్మాయే ఆయన్ని నలలో వేసుకోడానికి నానా రకాలుగా లయలూ హొయలూ చూపిస్తుంది. ఆడది అలా చేస్తే ఏ మగాడు ఊరుకుంటాడు....మీ అమ్మాయిని అదుపులో పెట్టుకోండి ....."

రాజేశ్వరి తారస్థాయిలో అరుస్తూ, చిందులు తొక్కుతూ విశ్వనాధాన్ని సరోజనూ తిడుతూనే ఉంది.

అవును ...రాజేశ్వరి ఎంతైనా అడది ❋